## కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**శివ్వంపేట, అక్టోబరు 23,ప్రభాతవార్త:** సీలింగ్ భూములను ఆక్రమిస్తే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొంతంపల్లి గ్రామంలో కబ్జాకు గురైన నక్షబాట, మాసానికుంట కబ్జాకు గురైందని ఫిర్యాదు ఇవ్వడంతో ఆయన కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నక్షబాటను, మాసానికుంట, సీలింగ్ భూములు కబ్జాచేశారని ఫిర్యాదు ఇవ్వడంతో పరిశీలించినట్లు, రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా కబ్జాకు గురైన మాసాని కుంట, నక్షబాట, సీలింగ్ భూముల వివరాలు సర్వే చేసి పూర్తి వివరాలు అందించాలని అధికారులకు సూచించారు. చెరవులు,కుంటలు,నక్షబాట కబ్జాకు పాల్పడితే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఆర్ఐ కిషన్, నాయకులు చింతల కరుణాకర్, మాజీ సర్పంచి గైనిబైటి శ్రీనివాస్, రెవేన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూమికి బదులు భూములు కేటాయించాలి

### -నీమ్జ్ డిప్యూటీ కలెక్టర్‌తో భూబాధితులు

**న్యాల్‌కల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:**

నీమ్జ్ కర్మాగారాలకు కొరకు తాము కోల్పోతున్న భూములకు బదులుగా భూములే కేటాయించాలని నీమ్జ్ భూబాధితులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని గణేష్‌పూర్ గ్రామంలో నీమ్జ్ భూబాధితులతో నీమ్జ్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూములకు ప్రభుత్వం పరిహారంకు బదులుగా మరో ప్రాంతంలో తాము కోల్పోతున్న భూములకు సమానంగా భూములు కేటాయించాలని సూచించారు. రైతులు డిమాండ్‌ను పై అధికారుల దృష్టికి తీసుకుపోతామని డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి రైతులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజు, తహసీల్దార్ భూపాల్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నేరెడిగుంటలో గ్రారమస్థులతో సమావేశమైన అసిస్టెంట్ కలెక్టర్

## గ్రామానికి ఉపయోగపడే పనులు గుర్తించాలి

### అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

**జోగిపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త:** గ్రామస్థులు రాబోయే సంవత్సరానికి ఉపాధి హామీ పథకంకింద చేపట్టేందుకు గ్రామానికి ఉపయోగపడే పనులు గుర్తించాలని అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మండల పరిధిలోని నేరెడిగుంటలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే పనులను గుర్తించేందుకు గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యంగా గ్రామానికి. రైతాంగానికి ఉపయోగపడే విధంగా పనులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ పథకం కింద పండ్లతోటల పెంపకం, చిన్నపాటి నీటివనరుల నిల్వ చేసుకునే అవకాశం ఉందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఆశోక్, ఏపివో అర్చన, ఐసి ఉదయ్, టిఏ మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి నర్సింహస్వామి, పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్‌కు బిఆర్ఎస్ నాయకుల వినతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు

సిద్దిపేట నియోజకవర్గంలో 25 ఏళ్ల నుంచి ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదని..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మంది నాయకులు అత్యుత్సాహంతో కొత్త సాంప్రయాలకు తెరలేపారని బిఆర్ఎస్ నాయకులు గుండ భూపేష్, పాల సాయిరాం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గంలో ప్రోటో కాల్ ఉల్లంఘనపై జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఐకెపి, పిఎసిఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి రాజ్యాంగబద్ధమైన పదవులు లేని కాంగ్రెస్ నాయకులు కొంత మంది అధికారుల ప్రోత్సాహంతో నప్రోటోకాల్ లేని కాంగ్రెస్ నాయకులు ప్రారంభం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రాజ్యాంగ బద్ధంగా పదవులు కలిగిన ఎమ్మెల్యే,ఎంపి, మున్సిపల్ చైర్మన్‌తో పాటు పిఎసిఎస్ చైర్మన్లు ఉన్నారని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా పదవులు పొందిన వారిని కాదని ఎలాంటి పదవి లేని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రోటోకాల్ ఉల్లంఘన చేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి ప్రోటోకాల్ ఉల్లంఘన కాకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు అధికారులు గట్టి ఆదేశాలను జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నంగునూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగంగౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేరుగు మహేష్ ఉన్నారు.

## ఉపాధ్యాయుల ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను అందజేసిన పిఆర్‌టియు నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 23 ప్రభాతవార్త:** కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నిక కోసం మెదక్ పట్టణ, మండల ఉపాధ్యాయుల ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను బుధవారం మెదక్ మండల నాయబ్ తహశీల్దార్ మహేందర్ గౌడ్‌కు మెదక్ జిల్లా పీఆర్టీయూ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, హవేళిఘనపూర్ ప్రధానకార్యదర్శి నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, రామకృష్ణ పాల్గొన్నారు.

## అవంచలో ట్రైనీ ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల పర్యటన

**నర్సాపూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలోగల ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఐఎఫ్ఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్‌వోఎస్ ట్రైనీ అధికారుల పర్యటించారు. గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రంతో పాటు లోటాస్ కంపెనీని వారు సందర్శించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అమలు, రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి అంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలతో కలిసి వారు భోజనం చేశారు. అనంతరం మహిళా సమాఖ్య సభ్యులతో పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టారు. అంతకుముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుతీరు, ప్రజల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారుల విధులపై ఆరాతీశారు. ప్రభుత్వ పథకాలు అమలు విధానం ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.మిషన్ బగీరథ మంచినీరు తదితర అంశాల పై వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఐఆర్ఎస్ ఆఫీసర్ సోనూపార్మర్, ఐపిఎస్ అరుణ్‌కుమార్‌సింగ్, ఐఎఫ్ఓఎస్ బోస్లే అక్షయ్ దినకర్, ఐఎఫ్ఎస్ మనీషా కాన్సల్, ఐపిఎస్ కె.ఎం.ప్రియాంకలు ఉండగా వీరితో పాటు ఎంపిడివో మధులత, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మి ప్రసాద్, ఎంపివో వైధ్య శ్రీనివాస్, ఏపివో అంజిరెడ్డి, టిఏ మురళీ, మాజీ సర్పంచ్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి మల్లేషం, కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్, కార్యదర్శులు, వివిద ప్రభుత్వ శాఖల అదికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆవంచలో పర్యటించిన ఐఎఫ్ఎస్ ఆఫీసర్ల బృందం తదితరులు

# ప్రయోజనాత్మక విద్యను బోధించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 23,ప్రభాతవార్త**

ప్రయోజనాత్మక విద్యాబోధన ద్వారానే విద్యార్థు లలో సృజనాత్మకత పెరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేటి మనుచౌదరి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించడంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను సైతం పరిశీలించి ల్యాబ్‌లు అన్ని అధునాతన సౌకర్యాలతో ఉన్నాయని పాఠ్యపుస్తకాలకు అనుగుణంగా అధ్యాపకులు విద్యార్థులకు ప్రయోజనాత్మక విద్యను బోదించాలని ఆదేశించారు. బాలికల పాఠశాలలో సైతం నిర్మాణంలో ఉన్న ల్యాబ్‌లను త్వరగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యకు సూచించారు. అంతకుముందు మండలంలోని పోతారం(ఎస్)లో గ్రామీణ సంఘం అరుంధతి(ఎస్‌హెచ్‌జి) వారు కనకతార ఇండస్ట్రీ ద్వార తయారు చేస్తున్న క్లాత్ బ్యాగులతో పాటు బఫ్ ప్లేట్‌ల తయారీ టైలరింగ్ యూనిట్లను ఆయన పరిశీలించారు.వారు తయారు చేసే విధానం బాగుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో జగదేవ్ ఆచార్య,తహశీల్దార్ రవిందర్‌రెడ్డి,ఎంపిడివోతో పాటు ప్రభుత్వ బాలుర ఉన్నల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

# పరిశ్రమల సహాయంతో గణనీయ మార్పులు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 23 ప్రభాతవార్త:**

పరిశ్రమల సహాయంతో గణనీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం తూప్రాన్‌లోని టోల్‌ప్లాజాలో ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐటీసీ కంపెనీ నిర్మించిన స్టడీహాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ రూ. 25 లక్షలతో స్వయంగా స్టడీ హాల్ నిర్మించడంతో రెసిడెన్షియల్ విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫిబ్రవరిలో రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక సందర్శనలో రెసిడెన్షియల్ స్కూల్‌లో పరిస్థితులను స్వయంగా పరిశీలించి అప్పటికప్పుడు విద్యార్థుల తాగునీటి కోసం ప్రిన్సిపాల్‌కు రూ. 50 వేల స్వయంగా ఇచ్చి రెండవ ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారని చెప్పారు. ఐటీసీ కంపెనీ 25 లక్షలతో స్వయ గా స్టడీ హాల్, లైబ్రరీ నిర్మించారన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్య టన తరువాత వీఎస్‌టీ కంపెనీ వారు 5 లక్షల వ్యయంతో మొత్తం హాస్టల్, పాఠశాలకు కొత్త రంగులు వేయించారన్నారు. అలాగే స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశారని, అలాగే స్థానిక క్రషర్ యజమానులతో మాట్లాడి వారి సహకారంతో వెనుక భాగంలో కూలిపోయిన కాంపౌండ్ వాల్‌కు మరమ్మత్తులు చేయించారన్నారు. అలాగే సొసైటీ వారు మంత్రి చొరవతో ఆగిపోయిన అదనపు తరగతి గదులను నిర్మించడం మొదలు పెట్టారన్నారు. ఈ మార్పులతో గురుకులంలో పిల్లల సంఖ్య ఈ సంవత్సరం గణనీయంగా పెరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. వారికి భౌతిక శాస్త్రాన్ని ఎలా సులభంగా అధ్యయనం చేయవచ్చో ఉదాహరణలతో బోధించారు. ఈకార్యక్రమంలో ఐటీసీ డిప్యూటీ సెక్రటరీ డా. సీఎస్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమీషనర్ ఖాజా పాషా, తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ హాల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### పశు సంపద ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## బలోపేతానికి పశు గణన దోహదం

### -పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 23 (ప్రభాతవార్త):**

పశు సంపద ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుగణన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పాడి పశుసంవర్ధక శాఖ చర్యలు తీసుకుంటుండగా, ఈనెల 25వ తేదీ నుండి ఇందుకు కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పశుగణనలో భాగంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు, గుర్రాలు, కుక్కలు, పిల్లులు తదితర 16 రకాల పెంపుడు జంతువుల వివరాలు సేకరించనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ ప్రక్రియ 4 నెలల పాటు కొనసాగుతుండగా, గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలలో తమ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి డిజిటలీకరణ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పశుసంపద రంగం మెరుగు పడుటకు, దేశ స్థూల జాతీయోత్పత్తికి సహకారం, వ్యూహాల రూపకల్పనకు పశుగణన ఎంతో దోహదపడుతుందని అన్నారు. అయితే పశువుల జనాభా (పెంపుడు జంతువులు మరియు కోళ్ల పక్షులు) వాటి జాతి, లింగం, వయస్సు వివరాలు సేకరించనుండగా, దేశవ్యాప్తంగా సమగ్ర వివరాలు సేకరించి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యల కోసం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని అన్నారు.

కాగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో తమ సిబ్బంది మీనా, హాజీ, గ్రామీణ ప్రాంతాలలో తమ పశువైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించనున్నట్లు వివరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి

**వెల్దుర్తి, అక్టోబరు 23 ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పీఏసీఎస్‌చైర్మన్ అనంతరెడ్డి, సీఈవోల సిద్ధయ్యలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మానెపల్లి, మంగళపర్తి, యశ్వంతరావు పేట, ఎం. జలాల్‌పూర్, కుకునూర్, దామరాంచ, ధర్మారం, అందుగులపల్లి గ్రామాలలో పీఏసీఎస్ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి ప్రభుత్వం ఏ-గ్రేడ్‌కు రూ.2320, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లో వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పోతిరెడ్డి, నాయకులు సోమప్ప, ఏఈవో వందన, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 23 ప్రభాతవార్త:**

అకాల వర్షాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం,ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్లు ఇవ్వకపోవడం వల్ల రోజు కరుస్తున్న వర్షానికి వడ్లనాని మొలకెత్తుతున్నాయన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని, ఒక వైపు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ఉద్దేశంతో పంటల మద్దతు ధరను పెంచడం,పండించిన పంటను నేరుగా కొని రైతులకు రావాల్సిన డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడం, కొనుగోలు కేంద్రాలకు, హమాలీలకు, కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బ్రోకర్ కమీషన్ కూడా ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతుల గురించి పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి రైతులకు బోసస్ ఇస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కొనుగోల కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్లు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి టార్పాలిన్లు ఇవ్వకపోతే మెదక్ జిల్లా బీజేపీ పక్షాన నిరసన ఉద్యమం చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డా. మురళీధర్ గౌడ్, బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, సీనియర్ నాయకులు రవీందర్, ఓబీసీ మోర్చా నాయకులు, శివ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు

### న్యాయమైన డిమాండ్ల సాధన కోసం

## కలెక్టరేట్ ఎదుట ఆశా కార్యకర్తల ఆందోళన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బిఆర్‌టియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశాకార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశాకార్యకర్తలు మాట్లాడుతూ నెలరోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్, డిఎం అండ్ హెచ్ఓ, ఆర్డీవోకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేదన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదట ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఆశాకార్యకర్తల ఆందోళనలో పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో పలువురు ఆశా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అలాగే బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి మంచే నర్సింలు, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, నంగునూర్ అధ్యక్షులు సిద్దేశ్వర్,బీడీ సంఘం జిల్లా అధ్యక్షులు శోభన్‌లను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆశా కార్యకర్తలు డిఎంఅండ్‌హెచ్ఓ ఫోన్‌లో మాట్లాడి ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఆశా రాష్ట్ర అధ్యక్షురాలు సతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి కనకవ్వ, బిఆర్‌టియు నాయకులు బండారి నర్సింహులు, బాయికాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదు

**కొల్చారం, అక్టోబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదులో రాష్ట్ర బీజేపీ నాయకులు మురళీధర్ గౌడ్ పాల్గొన్నారు. బుధవారం పోతంశెట్టిపల్లి గ్రామంలో రాష్ట్ర బీజేపీ నాయకులు మురళీధర్‌గౌడ్, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌లు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల చేత బీజేపీ సభ్యత్వం చేయించడం జరిగింది. ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. స్వచ్ఛందంగా ప్రజలు బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు, మెదక్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మెదక్ పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, కొల్చారం మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ సభ్యత్వ ఇన్‌ఛార్జి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, గ్రామ బూత్ అధ్యక్షులు పట్టణ మహేష్, కడిగే భాస్కర్, గ్రామ బీజేపీ నాయకులు గురూజై, చిరంజీవి, ప్రవీణ్, ఐలేష్, కృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బిజెపినాయకులు మురళీధర్‌గౌడ్ తదితరులు

## స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థిని మృతి

### -డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఘటన.. బస్సు అద్దాలు ధ్వంసం చేసిన గ్రామస్థులు

**పెద్దశంకరంపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త:** స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్‌లో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. ఆల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి, గ్రామస్థుల కథనం ప్రకారం...మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని అశ్విని(6) పట్టణంలోని శ్రీసాయి చైతన్య స్కూల్‌లో ఒకటవ తరగతి చదువుతోంది.బుధవారం పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను విడిచి పెట్టేందుకు వెళ్లగా లక్ష్మాపూర్ గ్రామానికి చేరుకోగానే అదే స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు డ్రైవర్ విద్యార్థినిని గమనించకుండా నిర్లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లడంతో బస్సు ఢీకొని విద్యార్థిని మృతి చెందినట్లు తెలుస్తుంది. దీంతో గ్రామస్థులు ఆగ్రహించి బస్సు అద్దాలను ధ్వంసం చేశారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోయిని సరిత, చందులకు ఇద్దరు కుమార్తెలు, ఇందులో పెద్ద అమ్మాయి అశ్విని శ్రీసాయి చైతన్య స్కూల్‌లో ఒకటవ తరగతి చదువుతోంది. పాఠశాల ముగించుకొని ఇంటికి వస్తుందని ఆశగా ఎదురు చూసిన తల్లిదండ్రులకు అశ్విని మృతి చెందిన వార్త తెలియగానే సంఘటన స్థలానికి చేరుకొని వారు రోధిస్తున్న తీరు అందరిని కలిచివేచింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి

**గుమ్మడిదల, అక్టోబరు 23 ప్రభాతవార్త:** వీధి కుక్కల దాడుల్లో గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమని విషయమని సీజీఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత రైతుకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. గుమ్మడిదలకు చెందిన తూపతి కృష్ణ గొర్లకొట్టంపై మంగళవారం అర్ధరాత్రి వీధి కుక్కలు తీవ్రంగా దాడిచేయగా 12 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న మండల నాయకులు వెటర్నరీ డాక్టర్ అరుణతో కలిసి బాధిత రైతును పరామర్శించారు. రైతుకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడిదల మండల పరిధిలోని గ

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు : ఎమ్మెల్యే

**శివ్వంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని చండి, తిమ్మాపూర్, చెన్నాపూర్, లచ్చిరెడ్డిగూడెం, చిన్న గోట్టిముక్కల, గుండ్లపల్లి, నవపేట్ గ్రామాలలో ఐకెపి, పీఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరి క్రిష్ణ, జిల్లా కో-ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు నాయక్, నాయకులు యాదగౌడ్,చింత స్వామి, రామచంద్రాగౌడ్, సర్పంచులు చంద్రకళ, శ్రీశైలం, బొల్లా బారతి, బిక్షపతి, ఎంపీటీసీలు ఆకుల ఇందిరా, శ్రీనివాస్, నువ్వల దశరథ, క్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

**పటాన్‌చెరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీఆర్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 పదవ తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి పూలమాల, శాలువా జ్ఞాపకాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు ఎస్.రాజు, సుధారాణి, స్వప్న,రేఖ, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, బిక్షపతి మాట్లాడుతూ తిరిగి తమ విద్యార్థులను కలవడం ఆనందం గా ఉందన్నారు. మంగయ్య, తులసి కుమార్, కృష్ణ, నగేష్, ప్రభాకర్‌రెడ్డి, దయాకర్, సంతోష్, వరలక్ష్మి, భాగ్యరేఖ, నీలిమ, అరుణ, సునిత పాల్గొన్నారు.

## రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

**పటాన్‌చెరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బొల్లారం పారిశ్రామిక వాడలోని ర్యాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.9,100 మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. బుధవారం ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందచేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్‌రెడ్డికి పరిశ్రమ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరిశ్రమ కార్మికులు కార్మిక శాఖ అధికారి రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు కాలి రాజు, సంపత్, కొండల్‌రెడ్డి, ప్రసాద్, జితేందర్‌సింగ్,శ్రీనివాసులు, సుంకన్న, వెంకటేష్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించండి

మాట్లాడుతున్న విఆర్ఎల వారసులు

**చిన్నకోడూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** విఆర్ఎల వారసులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాలు కల్పించాలని విఆర్ఎల వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుమల్ల రాజలింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 9, 2020న గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఎలకు పేస్కేల్‌తోపాటు విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి అమలుచేయకపోవడంతో సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 80 రోజుల పాటు సమ్మె నిర్వహించి ప్రభుత్వం ద్వార చర్చలు జరిపి వారి వారి విద్యార్హతను బట్టి సర్దుబాటు చేయాలని వివరించామన్నారు.చర్చలు విన్న ప్రభుత్వం జివో నం 81,85 విడుదల చేసిందని జీవోలు విడుదల చేసిన తర్వాత ప్రభుత్వం మారిందని గుర్తు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు వయస్సు పైబడిన విఆర్ఎల వారసులకు సైతం ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వయస్సు పైబడిన విఆర్ఎల వారసులు శ్రీనివాస్, రాజు, సుందర్, ప్రశాంత్, కనుకయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసా :ఎమ్మెల్యే

**నర్సాపూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు. బుదవారం క్యాంపు కార్యాలయంలో బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నర్సాపూర్‌కు చెందిన పి.కిష్టయ్యకు రూ.60 వేల చెక్కును, తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన జి శ్రీశైలంకు చెందిన రూ. 60 వేల చెక్కును, రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన రామరాజుకు 60 వేల చెక్కును, కాగా శివ్వంపేటకు చెందిన ఫేక్ మగ్దూమ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 25 వేల రూపాయిల చెక్కులను ఎమ్మెల్యే సునీతారెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మన్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మాజీ జడ్‌పిటిసీ బాబ్యనాయక్, మాజీ సర్పంచ్‌లు ఉమ్లానాయక్, నాయకులు సత్యంగౌడ్, రింగుల ప్రసాద్, మహ్మద్, సలీం, ఆనంద్‌కుమార్, యువ నాయకులు తొంట వినయ్, ఇర్ఫాన్, సద్దాం, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నర్సాపూర్ అక్టోబరు 23, ప్రభాతవార్త:** పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో సభ్యులుగా ఉన్న తొంట వెంకటేశ్ అకస్మికంగా మృతి చెందినందున అతని భార్యకు రూ. 10 వేల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు మాచునూరి మల్లేష్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ భ్యులు దండుదశరథ, ఏ.శ్రీశైలంయాప్, జగదీశ్వర్, ఎల్లపేరం శ్రీనివాస్, మిర్యాల చంద్రశేఖర్, మంగలి రమేవన, తొంట వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖోలో మోడల్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

**నర్సాపూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జక్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఖోఖో పోటీలో పాల్గొని తమ ప్రతి భ చూపి విజయకేతనం ఎగురవేశారని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20 తేదీన ఆదివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఖో ఖో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయి అండర్ 14లో బాగంగా ఖోఖో పోటీల్లో జక్కనల్లి మోడల్ స్కూల్ నుండి విద్యార్థులు పాల్గొని విజయం సాధించారని తెలిపారు. ఖోఖో పోటీలో మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులు జిప్రసన్న, బి. శ్రీజ, జి.దివ్య పాల్గొని విజయం సాధించి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఫర్హానా, ఉపాధ్యాయు ల బృందం అబినందించారు.

ఖోఖో పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఫర్హానా, ఉపాధ్యాయులు



నియామకపత్రం అందుకుంటున్న మానపాటి ప్రదీప్ కుమార్

## బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్‌కు చెందిన మానపాటి ప్రదీప్ కుమార్‌ను నియమిస్తూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కటికె కృష్ణాజీ, యువత విభాగం షాద్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్ వర్మ, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు వేణు గోపాల్, నందిగామ మండల కన్వీనర్ యాదయ్య, యువత కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు, బీసీ నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

## గున్న భీమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన గున్న భీమయ్య యాదవ్ కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలికట్ట గ్రామంలోని గున్న భీమయ్య యాదవ్ ఇంటికి చేరుకొని ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లేష్ యాదవ్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏ జాబితాకి మార్చాలి

బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** ముదిరాజ్ కులస్థులను బీసీ డీ జాబితా నుండి బీసీ ఏ జాబితాలోకి చేర్చాలని కోరుతూ బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసినట్లు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందె బాబయ్య తెలిపారు. బుధవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చెప్పారి శంకర్ ముదిరాజ్ పిలుపు మేరకు, రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శివయ్య, సంతోష్ కుమార్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయానికి చేరుకొని బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ జాబితాలో చేర్చాలని కోరారు. ముదిరాజ్ జనాభాలో కొంత మంది మత్స్య వృత్తి, తోటల పెంపకంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, మిగతా ముదిరాజ్‌లు ఇతర వృత్తులపై ఆధారపడి పేదరికంలో దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులస్తులను కావలి, బంటు, కోలి, ముత్తరాసి, తెలుగోళ్లు అని రకరకాల పేర్లతో పిలుస్తారని, బీసీ కమిషన్ సర్వేకు వచ్చిన సమయంలో ముదిరాజ్ అని చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు బి.కె. మహేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కుమార్, వెంకట్, ఈటెల భద్రన్న, పద్మ, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కేటాయించిన భూమిని పరిశీలించిన విద్యాధికారి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న మండల విద్యాధికారి

**బొంరాస్‌పేట్,అక్టోబరు23,ప్రభాతవార్త ః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగడిమైలారం పాఠశాలకు గ్రామంలో 5 ఎకరాల భూమిని పాఠశాల నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందని బుధవారం మండల విద్యాధికారి హరిలాల్ భూమిని పరిశీలించారు.గ్రామప్రజలతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం చౌదర్‌పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్‌గౌడ్‌తో కలిసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మూడుమామిళ్ళ తాండ పాఠశాలను సందర్శించి తాండవాసులతో తమపిల్లలను ఇతర పాఠశాలలకు పంపించకుండా తాండలోనే చదివించే విధంగా చూడాలని ఎంఈఓ తాండవాసులను కొరడం జరిగిందని సిఆర్‌పి సోమ్లనాయక్ తెలిపారు.గత జూన్ నెల నుండి పాఠశాలకు పిల్లలలు రాకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయున్ని ఇతర పాఠశాలకు పంపించడం జరిగిందని అందుచేత తాండవాసులు ప్రత్యేకంగా చోరవతీసుకోని ఇక్కడే పిల్లలను చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కేశంపేట, అక్టోబరు23,ప్రభాతవార్త ః** మండల పరిధిలోని సంగెం గ్రామంలో బుధవారం జిమ్స్ హోమియోపతి మెడకల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు సంగెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు బాలింతలకు మరియు చిన్నపిల్లల్లో వచ్చే ఎముకలకు సంబంధించిన వ్యాధులు వాటి లక్షణాలు త్వరితగతిన గురి ంచేందుకు ఆనువైన పరీక్షలు నిర్వహించామని చిన్న పిల్లలకు ఎముకలు కీళ్ల వ్యాధులు ముఖ్యంగా కాల్షియం లోపంవల్ల వస్తున్నాయని వాటి నివారణకు తీసుకోవలసిన తగు జాగ్రత్తలను మెడికల్ క్యాంపు సిబ్బంది వవరించారు. అంగన్‌వాడీ ఐసిడిఎస్ శమంత ముచ్చింతల జిమ్స్ హోమియోపతి ఆసుపత్రి మెడికల్ కాలేజి సిబ్బంది చిన్నారులు బాలింతలు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఫోన్లు ఎత్తకుండా అవమానించడం తగదు

### టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, బక్కని నర్సింహులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 23) :** అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి ప్రజలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా అవమానపర్చినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియావళిని ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. బుధవారం ఫిర్యాదు ప్రతిని స్థానిక మీడియాకు విడుదల చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం సముద్ర మట్టానికి ఎత్తైన ప్రదేశంలో ఉన్నదని, ప్రజలు సాగునీరు, తాగునీరు కోసం కేవలం వర్షాలపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం చెరువులు, కుంటలు, పాటు కాల్వలు కబ్జాలకు గురవుతుండగా నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖలు మౌనం వహిస్తున్నాయని ఫిర్యాదులో ఆరోపించారు. ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ కానుగుల కుంట పరిధిలో నరసింహ్మ మూర్తి అనే వ్యక్తి కల్వర్టుకు అడ్డంగా గోడ నిర్మించగా రోడ్డు భవనాల శాఖ, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖలు కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టు వాస్తవాలకు వ్యతిరేఖంగా ఇచ్చి సదరు నరసింహ్మ మూర్తికి అనుకూలంగా వరదనీటిని ఆర్‌అండ్‌బీ స్థలం నుండి కాలువ తీసి నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు. నేటికీ అక్రమ నిర్మాణాలు యధాతథంగా ఉండగా అధికారులు స్పందించడం లేదని, అదేవిధంగా ఎలికట్ట గ్రామ శివారులో లాదోని చెరువు నుండి వర్షాకాలంలో వాగు ప్రవహిస్తుందని, వాగు ద్వారా వచ్చే వరదనీరు ఫరూఖ్‌నగర్ శివారులోని బొబ్బిలి చెరువు, అప్పారెడ్డిగూడ, నందిగామ గ్రామాల నుండి నర్సప్పగూడ చెరువు గుండా హిమాయత్‌సాగర్‌కు చేరుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ, నీటి పారుదల శాఖల అనుమతులు లేకుండా బఫర్ జోన్‌లో స్తంభాలతో లైన్ పాతగా వర్షాకాలంలో సదరు లైన్ కొట్టుకుపోయిందని, అక్టోబర్ 7న విద్యుత్ శాఖ వారు తిరిగి లైన్ పాతుతుండగా స్థానిక రైతుల ఫిర్యాదుతో తానే అక్కడికి వెళ్లి వాగు పరిధిలో స్తంభాలు పాతకుండా ఇరిగేషన్ శాఖను సంప్రదించి పని ప్రారంభించండి అనగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డి తాత్కాళికంగా పనులు నిలిపివేసి మళ్లీ రాత్రివేళలో స్తంభాలు పాతి లైను వేశారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లేఖలో పేర్కొన్నారు. కారణం తెలుసుకోవడానికి ప్రయత్నించగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, ఏడీ, ఏఈలు ఫోన్లు ఎత్తడం లేదని, పై అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నుండి ప్రజలకు జవాబు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా అవమానించినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నియమావళిని ఉల్లంగిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బక్కని ప్రభుత్వానికి లేఖ రాశారు. అధికారులపై చర్యలు తీసుకోకపోతే సదరు అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బక్కని హెచ్చరించారు.

రూబిక్స్ క్యూబ్ పోటీల్లో గెలుపొందిన చైత్ర

## స్పీడ్ క్యుబింగ్‌లో క్యాంస పథకం అందుకున్న చైత్ర

**తాండూరు టౌన్ అక్టోబరు23,ప్రభాతవార్త :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఎస్ఎఫ్ఎ సంస్థ నిర్వహించిన రూమిక్స్ క్యూబ్ రాష్ట్ర ఛాంపియన్ షిప్‌లో తాండూరు విద్యార్థిని కందుకూరి చైత్ర పాల్గొని మూడవ స్థానాన్ని సాధించింది.తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజి గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో బిసి నేత కందుకూరి రాజ్ కుమార్ వాణిల కుమార్తె చైత్ర 8వ తరగతి చదువుతుంది.ఈ ఏడాది గచ్చిబౌలి స్టేడియంలో చాంపియన్ షిప్ 24 పేరుతో 6వ వార్షికోత్సవంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తుంది.అందులో భాగంగా రూబిక్స్ క్యూబ్ పోటీల్లో అండర్14 బాలికల విభాగంలో చైత్ర పాల్గొని కేవలం 41 సెకండ్లలో పూర్తి చేసి కాంస్య పథకాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా తాండూరుకు చెందిన ప్రముఖలతో పాటు నేతాజి గురుదేవ్ గురుకుల్ యాజమాన్యం అభినందించారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**యాలాల అక్టోబరు23,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో బస్ షెల్టర్ శంకుస్థాన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...కర్ణాటక సరిహద్దు ప్రాంతం అయిన బషీరాబాద్ మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో మైల్వార్ గ్రామానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం యాలాల్ మండలం హజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో హజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు సుమారు 100మంది బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కడ్మూరు బస్టాండ్‌వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సుధాకర్‌రెడ్డి తదితరులు

**పూడూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :** హైమాస్ట్ లైట్లు ఏర్పాటుతో గ్రామంలోని బస్టాండ్‌వద్ద చీకటి సమస్యలు తొలగి పోయాయాని పలువురు గ్రామస్తులు తెలిపారు.రూ.లక్షా 50వేల ఎస్‌జిఎఫ్ నిధులతో మంజూరీ అయిన హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు బుధవారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ బస్టాండ్ ఆవరణలో భూమిపూజ చేసి స్తంభ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనే ప్రధాన చౌరస్తాగా భావించే బస్టాండ్‌వద్ద ఈ లైట్లను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.ఇందుకు సహకరించిన పరిగి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జె సుధాకర్‌రెడ్డి,సుక్కయ్య,గ్రామస్తులు శంకరయ్య,కిష్టయ్య, విఠలయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది పనితీరు భేష్

**కేశంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో బుధవారం 108 అంబులెన్స్ సిబ్బంది పనితీరును జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో చికిత్సకు వచ్చిన పెషెంట్లకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ అందించాలని 108 సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల పరికరాలు కండిషన్‌లో ఉన్నాయని మీ పనితీరు బాగుందని 108 బృందాన్ని అభినంధించారు. ఎప్పటికీ ఇదే విధంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ రాజాబాబు ఈఎం టి రామచంద్రయ్య పైలెట్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

## పరిగిలో బిజెపి సభ్యత్వ నమోదు

**పరిగి అక్టోబరు23,ప్రభాతవార్త :** పరిగి పట్టణ కేంద్రంలో కొడంగల్ చౌరస్తా వద్ద పరిగి బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి,బిజెవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయి చరణ్ రెడ్డి,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జీ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొని యువతి యువకులను బిజెపిలో సభ్యత్వ నమోదు చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య,విజయ్ భాస్కర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి,రాము యాదవ్,బిజెపి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ రెడ్డి,పరిగి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ఆఫీస్ సెక్రటరీ వెంకట్,బిజెవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్,పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బిజెవైఎం పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ గౌడ్,ఓబిసి మోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్,బిజెవైఎం పరిగి మండల అధ్యక్షుడు రవి కుమార్,బిజెవైఎం పరిగి పట్టణ అధ్యక్షుడు సాయిచరణ్ గుప్తా,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు సౌందర్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్,కన్నెల రాజు,ఓబిసి మోర్చా టౌన్ జనరల్ సెక్రెటరీ సాయి మహరాజ్,బిజెపి పరిగి టౌన్ కోశాధికారి జై శ్రీరామ్,బిజెపి యువ నాయకులు నరసింహ,అజయ్,అనిల్ కుమార్, శంకర్,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

### నేడు చౌడాపూర్‌లో ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పర్యటన

**చౌడాపూర్ అక్టోబరు23,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలలో నేడు గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యటించనున్నారు.సర్వే నెంబరు 49,208 గల అసైన్మెంట్ భూములను పరిశీలించనున్నారని అసైన్మెంట్ భూముల రైతుల సమస్యలను పరిష్కరించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.వివిధ శాఖల ఉన్న తాధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా

**పరిగి అక్టోబరు23,ప్రభాతవార్త :** పరిగి పట్టణ కేంద్రంలో ఎబివిపి పరిగి ఆధ్వర్యంలో పెండింగ్

వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సం వారోత్సవాల్లోభాగంగా పోలీసు కమిషనరేట్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని భారత్‌నగర్‌లో శ్రీవాణి స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలోని 8,9,10వ తరగతి విద్యార్థులు విచక్షణతో కూడిన చరవాణి వాడకం అన్న అంశంపై వ్యాసరచన రాశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.సత్యం మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రభావం ఉంటుందని వాటిని అవసరం మేరకే వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు

పోతిరెడ్డిపల్లిలో వడ్లకోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రజిత

**చేర్యాల, అక్టోబరు 23, ప్రభాతవార్త :** చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ పంచాయతి కార్యదర్శి పల్లె రజిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపి సెంటర్లలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. మార్కెట్లో కరెంటు, తాగునీరు, బార్‌దాని, జల్లెడబట్టె మిషన్లు రైతులకు అందుబాటులో ఉంచాలని సిఏ రమకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రాయపోల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎపిఎం కిషన్ తదితరులు

**రాయపోల్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపిఎం కిషన్ రైతులకు సూచించారు.బుధవారం రాయపోల్ మండల పరిధిలోని అనాజిపూర్, తిమ్మక్కపల్లి, కొత్తపల్లి, మంతూర్, లింగారెడ్డిపల్లి, ఆరేపల్లి తదితర గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు.ఏ గ్రెడ్ వరి ధాన్యానికి రూ 2320,బి గ్రెడ్ వరి ధాన్యానికి రూ.2300 ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సీసీలు, సీఏలు రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**నంగునూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎం మహిపాల్ అన్నారు. బుధవారం ఎంపిడిఓ లక్ష్మప్ప, తహసీల్దార్ సరితతో కలిసి ఖాతా, గట్లమల్యాల, అంక్షాపూర్, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, రాంపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సౌకర్యార్థం గ్రామా గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సన్న రకాలకు ప్రత్యేకంగా గట్లమల్యాలలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి,సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, పంగ లింగం, సాయిలు, మల్లేశం, బాలకిషన్,పంచాయతీ కార్యదర్శులు, విఏఎలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కడెం లింగమూర్తి

**మిరుదొడ్డి, అక్టోబరు 23, ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కడెం లింగమూర్తి అన్నారు. బుధవారం మండల గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం. సుధీర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 17 గ్రంథాలయాలు ఉన్నాయని 15 సొంత భవనాల్లో ఉండగా రెండు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయన్నారు. కొన్ని గ్రంథాలయల భవనాలలో మౌలిక సదుపాయాలు లేవని వాటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాయాలయాలు పరిశీలించిన అనంతరం నెలకొన్న సమస్యలను జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో దుబ్బాక లైబ్రేరియన్ డి.రాజు, మిరుదొడ్డి లైబ్రేరియన్ కే.తిరుపతిరెడ్డి, విశ్రాంత లైబ్రేరియన్ రవీందర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి

**చేర్యాల, అక్టోబరు 23, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని జేఏసి ఆధ్వర్యంలో మంగళవారం జనగామ డీసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి చేర్యాల పట్టణంలోని నివాసంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.నాడు ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్‌లో ఉండి నాటి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని రప్పించి చేర్యాలలో పెద్దఎత్తున ధర్నా చేశామన్నారు. చేర్యాల పూర్వ వైభవం కోసం జేఏసి నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాలకు ఊపిరి పోసిన గడ్డ నాటి ముఖ్యమంత్రి కేసిఆర్, హరీష్‌రావు వారి స్వార్థం కోసం ఈ ప్రాంతాన్ని వాడుకుని మోసం చేశారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలను సిద్దిపేట జిల్లాలో కలిపి ఈ ప్రాంతాన్ని ముక్కలుగా విభజించి బిఆర్ఎస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని చెప్పారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా చేర్యాల ప్రాంతానికి జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం రెవెన్యూ

డీసిసి అధ్యక్షుడు కొమ్మూరికి వినతిపత్రం అందజేస్తున్న జేఏసి నాయకులు

డివిజన్, నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో పూర్మ ఆగంరెడ్డి, తోకల ఉమారాణి, అందె అశోక్, అందె బీరన్న, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, చంద శ్రీకాంత్, కొమ్ము రవి, మహదేవుని శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, ఆడెపు నరేందర్, ఈరి భూమయ్య, అందె నానిబాబు, పూర్మ సంజీవరెడ్డి, మన్నె సత్యవర్ధన్, కాశెట్టి ఉపేందర్, ఎండి జహురుద్దీన్, వంగపల్లి శ్రీనివాస్, ముత్యం అంజయ్య, పర్వతం చంద్రయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బండి శ్రీనివాస్, నంగి కనకయ్య, బండారి సిద్ధులు, కె.రాజన్న, తిరుపతన్న, మల్లేశం తదితరులు ఉన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

### మాల మహానాడు మహాపాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బకొట్టేలా వ్యవహరిస్తున్నాయని ఎస్సీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిషోర్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న మహాపాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మాలమహానాడు హుస్నాబాద్ మండల ప్రధానకార్యదర్శి బండెల హరీష్‌బాబు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన దేశ అత్యున్నత స్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పు అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలిపెట్టు అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల పేరుతో రాజ్యాంగ మౌళిక సూత్రాలను దెబ్బ కొట్టేలా న్యాయ వ్యవస్థను రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు.రాజ్యాగ విరుద్ధంగా వర్గీకరణ ప్రయత్నాలు చేస్తున్న ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వమించబోయే పాదయాత్రలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజులు పాల్గొంటున్నారని సూచించారు. కార్యక్రమంలో మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్,ప్రసాద్,రాజశేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ పంచాయతీ వాటర్‌మెన్ మద్ది రాములు అనారోగ్యంతో మృతిచెందడంతో...బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ మైలారం శ్యాములు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కాట్రియాల గ్రామపంచాయతీలో మృతుడు మద్ది రాములు వాటర్‌మెన్‌గా పనిచేస్తే గ్రామానికి సేవలు అందించాడన్నారు. ఆయన కుటుంబానికి తనతోపాటు మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్, వార్డు సభ్యులతో కలిసి రూ. 5వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

### కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జయలక్ష్మి అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలంలోని రంగయ్యపల్లి, ఎల్లాయిపల్లి, మైలారం గ్రామాలలో ఎపిఎం ఆంజనేయులు, మాజీ ఎంపిపి కీసర పాపయ్యతో కలసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండిచిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2320 కాగా బి గ్రేడ్‌కు 2300 ఉందన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కళ్లాల వద్దే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు,శ్రీనివాస్,ఎల్లయ్య,సిసి బాల రాజు, సేనాపతి మహిళా సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జంగరాయి సహకార సంఘం సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి చందాపూర్, అంబాజీపేట, జంగరాయి, కొర్విపల్లి, గవ్వలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, నెల్లూరు,ప్రభాకర్, శ్రీనివాస్, సిద్దిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రబాకర్, శ్రీనివాస్‌గౌడ్, బాలక్రిష్ణ, సాయిలు, కుమార్ పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు మైసయ్యయాదవ్ డిమాండ్‌చేశారు.బుధవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఆకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని,రుణమాపీ కాని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన అన్నారు. లేనిఎడల రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

### ఝాన్సీలింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పంచాయతి కార్యదర్శి పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతులు విక్రయించాలని, బయట దాళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గయ్య, గ్రామ అధ్యక్షుడు మానె గల్ల రామకృష్ణయ్య, తాజా మాజీ సర్పంచ్ పంబల్ల జ్యోతి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టేకుమట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానప్పగారి నర్సారెడ్డి, మాజీ వార్డు సభ్యులు బానప్పగారి నవీన్‌రెడ్డి, గ్రామపెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

### ఆలయాలపై దాడులకు నిరసనగా 'ఖేడ్' బంద్

నారాయణఖేడ్‌లో ధర్నా నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయకులు

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసిస్తూ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి పిలుపు మేరకు బుధవారం నారాయణఖేడ్ పట్టణం బంద్ నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నారాయణ్‌ఖేడ్ పట్టణంలోని వ్యాపార సముదాయాలను నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్ చేసుకుని బంద్‌కు సహకరించారు. పట్టణంలోని మంగల్‌పేట్ దుర్గాభవాని మాత ఆలయం నుంచి పట్టణంలోని రాజీవ్ కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించి కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపూదాడి చేసిన వారిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వనరు రాజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పత్తిరి రామకృష్ణ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు దశరథ్, పట్నం మాణిక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### ఆలయాన్ని దర్శించుకున్న విద్యాపీఠం వ్యవస్థాపకులు

#### -డిసెంబరులో ధ్వజస్థంభం ప్రతిష్టాపన

**చౌటకూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్రియాల గ్రామంలో కొలువున్న శ్రీలక్ష్మీ అనంతపద్మనాభస్వామి ఆలయాన్ని శ్రీజ్యోతి ర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల వినతిమేరకు ఆలయ ముందర ధ్వజస్థంభం ప్రతిష్టాపన డిసెంబరులో నిర్వహించాలని నిర్ణయించారు. ఆలయంలోని పాత విగ్రహాలను ఎక్కడో ఒకచోట ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని సూచించారు. ధ్వజస్థంభం ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించాల్సిన హోమాలు, యజ్ఞాలు, పూజల విషయాన్ని గ్రామస్థులకు సిద్ధాంతి వివరించారు. ధ్వజస్థంభం ప్రతిష్టాపన పూజలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను ఆహ్వానించాలని గ్రామస్థులు నిర్ణయించారు. కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు మహారాజుల రామకృష్ణశర్మ, కాంగ్రెస్ నాయకులు చిన్నరోళ్లపాటి రాజశేఖర్, మాజీ ఎంపిటిసి సభ్యులు తుంగె పండరి, భానూర్ లక్ష్మణ్, భాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో పోలీసుల సైకిల్ ర్యాలీ

**నర్సాపూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ను పురస్కరంచుకొని నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ లింగం ల అధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ , పుర ప్రముఖులు, విధ్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ స్టేసన్ ముందు నుండి ప్రారంభమై నర్సాపూర్ పట్టణంలోని ప్రదాన వీధుల గుండా సాగింది. ఈ ర్యాలీలో పోలీసు అమరవీరులకు జోహార్లు అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను వారు గుర్తు చేసుకొని వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి, ఎస్ ఐలింగం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ తో పాటు పుర ప్రముఖులు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**కొండపాక, అక్టోబరు 23, ప్రభాతవార్త**

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని కార్యకర్తలను కంటికిరెప్పల అండుబాటులో ఉండి కాపాడుకుంటామని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.బుధవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదినిపూర్ గ్రామానికి చెందిన కిష్టాపూరం నర్సయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి కుటుంబసభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా కి ంద మంజూరైన రూ॥ 2 లక్షల చెక్కును రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు దేవి రవీందర్‌తో కలిసి మెదినిపూర్‌లో మృతుడి భార్య అకవ్వకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ పార్టీ కార్యకర్తలను అదుకోవడానికి ప్రమాద బీమా సదుపాయం కల్పించరన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 363 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ॥ 7.26 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో 97 వేల మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ం, సిఎం రేవంత్‌రెడ్డి రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కరాని అరోపించారు. కమీషన్లు దండుకొవడానికే మూసి నది ప్రక్షాళన అన్నారు. హైడ్రా బాధితుల కోసం తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరి గిందని తెలిపారు.

కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, ఎన్ఆర్ఈజిఎష్ మాజీ రాష్ట్ర నాయకురాలు కొలసదు ్గణ రవీందర్, నాయకులు అక్కణ్ణారాజు, తాజా మాజీ సర్పంచ్ దశరథం, ఉప సర్పంచ్ నాగరాజు, లగిశెట్టి కనకయ్య, అహ్మద్, పిస్క సాగర్, గొటి సంపత్, లింగం, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**కొండపాక, అక్టోబరు 23, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎం.డి.హసన్ కుటుంబ సభ్యులను ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం కుకునూరుపల్లిలో పరమర్శించారు. హసన్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్‌విఎం అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఈ సందర ్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఆయన వెంట ప్యాక్స్ వైస్‌చైర్మన్ అమరేందర్, లక్ష్మణారాజు, కొల రవీందర్, అహ్మద్, సంపత్, అజిముద్దిన్ తదితరులున్నారు

రవీందర్‌గౌడ్‌కు నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

### గౌడ హక్కుల పరిరక్షణ సమితి

## మండల అధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్

**కోహెడ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం కోహెడ మండల అధ్యక్షునిగా గర్రెపల్లి రవీందర్‌గౌడ్‌ను నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షులు గర్రెపల్లి సాయితేజగౌడ్ నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరాటంలోనైన ముందుంటానని తెలిపారు. గౌడ హక్కుల సాధన కోసం కృషి చేయడంతో పాటు సంఘం పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు శ్రవణ్‌గౌడ్ చిన్నకోడూరు, నంగునూర్, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అంజిగౌడ్, సాయిగౌడ్, రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, అక్టోబరు 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కొంచెంల మల్లాగౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.41,500 చెక్కును బుధవారం మల్లాగౌడ్ కుమారుడు రాజుకు మండల తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరి కిష్టాగౌడ్, తాడూరి స్వామిగౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు సన్మానం



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

**వర్గల్, అక్టోబరు 23 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జెల్ల మల్లేశం మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీపెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను భక్తులు, ముదిరాజులు, దాతల సహాయ సహకారాలతో విజయవంతంగా పూర్తిచేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో ప్రముఖులు, భక్తులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొని భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్యాజానీ, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి

#### బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్‌బాబు



మాట్లాడుతున్న శంకర్‌బాబు

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పాల్‌టెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్తిస్థాయి అధ్యాపకులను నియమించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాలలో 360 మంది విద్యార్థులు ఉన్నారని వారికి కావాల్సిన కనీస సౌకర్యాలు కళాశాలలో లేకపోవడం బాధాకరమైన విషయమన్నారు. ఈ విషయంలో రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి విద్యార్థులకు కావాల్సిన సౌకర్య

Main-IV(MDK)-oct 23:Main-IV(MDK)-oct 23.qxd 10/23/2024 8:11 AM Page 1



## పాఠశాల గదికి తాళం

**కంగ్టి, అక్టోబరు 23 ప్రభాతవార్త:** కంగి మండలంలోని దెగుల్‌వాడీ ప్రాథమికోన్నత పాఠశాలలో బుదవారం వంటగదికి మాజీ సర్పంచ్ చంద్రమ్మ తనయుడు గోపాల్‌రెడ్డి తాళంవేశారు. ఈసందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మించిన వంటగది 3,40 వేలరూపాయలు ఇప్పటివరకు కేవలం 90,000 రూపాయలు మాత్రమే ప్రభుత్వం చెల్లించిందని మిగతా

పాఠశాలకు తాళం వేసిన దృశ్యం

డబ్బులు నేటివరకు చెల్లించకపోవడంతో వంటగదికి తాళాలు వేశామన్నారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించిన వెంటనే వారికి తాళాలు అందజేస్తామన్నారు. ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయురాలు రేఖారాణి మాట్లాడుతూ మధ్యాహ్నంభోజనం ఆరుబయటే వండమని, పాత్రలన్నీ బయటపెట్టామని తెలిపారు. ఆరుబయట మధ్యాహ్నభోజనం వండమని వారికి పరిష్కారంచేసి తాళాలు ఇచ్చేవిధంగా చూడాలని కోరారు.

## రోజురోజుకూ పెరుగుతున్న క్యాన్సర్‌వ్యాధిగ్రస్థులు

**సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** రోజు రోజుకూ క్యాన్సర్ వ్యాధి బారినపడేవారి సంఖ్య పెరుగుతుందని.. తొలిదశలో గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన వ్యాధి నుంచి కోలుకోవచ్చునని డాక్టర్ భాస్కర్ అన్నారు. క్యాన్సర్ అవేర్‌నెస్ వీక్ 2024లో భాగంగా బుధవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో లోహిత్ సాయి అసుపత్రి, కార్డియాక్ సెంటర్ చైర్మన్ డాక్టర్ భాస్కర్, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ధూమపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండడంతోపాటు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కో-ఆర్డినేటర్ జోజి,కళాశాల ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్,ఆసుపత్రి మేనేజర్ చంద్రశేఖర్, సిబ్బంది రమేష్, అంజనేయులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

**పాపన్నపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త:** గుర్తు తెలియని లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని యూసఫ్‌పేట గ్రామానికి చెందిన మహమూద్ (65) బుధవారం పాపన్నపేట సంతకు ద్విచక్ర వాహనంపై వచ్చి సరుకులు కొనుగోలు చేసుకుని స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనగా మహమూద్ కింద పడిపోగా లారీ వ్యక్తిపై నుంచి ఆపకుండా వెళ్లిపోయాడన్నారు. విషయాన్ని గమనించిన ప్రజలు పాపన్నపేట పోలీసు ఠాణాకు సమాచారం అందించడంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేసుకోండి

**మనూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని 1 నవంబరు 2021కి ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు, తమ ఓటుహక్కును నమోదు చేసుకోవచ్చని తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. అర్హత ఉన్నవారు గ్రామాల్లోని మీసేవా కేంద్రాల్లో ఫారం 18లో ఆన్‌లైన్ అప్లై చేసుకుని, అప్లికేషన్‌ను రెవిన్యూ కార్యాలయంలో అందచేయాలని తహసీల్దార్ సూచించారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని వెంకటస్వామి సూచించారు.

## చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న నవీన్‌కుమార్

**కంగ్టి, అక్టోబరు 23 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని దెగుల్‌వాడీ గ్రామంలో బుధవారం జిల్లా పోషణ సమన్వయకర్త ఆధ్వర్యంలో అంగన్వాడీ 1, రెండు సెంటర్లకు సంబంధించి సూపర్‌వైజర్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా వయస్సుకు తగిన బరువులేని పిల్లలు, ఎత్తుకు తగిన బరువులేని పిల్లలందరినీ పరిశీలించారు. నెలవారి బరువు ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌నందు నమోదుచేస్తారు. ఎత్తుకు తగిన బరువులేని పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ, బాలింతలు, తల్లిదండ్రులకు పిల్లల బరువు, ఎత్తులను కొలిచి వారి పోషణ స్థితిని తెలియజేశారు.

**పోషణ పంచ సూత్రాలు:**

మొదటి వందరోజులు గర్భస్థ దశ నుంచి బిడ్డ పుట్టి, రెండు సంవత్సరాల వరకు, సమతుల ఆహారం, రక్తహీనత నివారణ, డయేరియా నిర్మూలన, పరిశుభ్రత, వీటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ విశాల్, అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, హిందుమతి, హెల్పర్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మిన్‌పూర్‌లో కొలిక్కిరాని చెరువుల పంచాయితీ

**పుల్‌కల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్‌పూర్‌లో చేపలచెరువుల పంచాయితీ ముగిసిపోవడం లేదు. గ్రామంలో ముదిరాజ్‌లు ఇతరకులాల మధ్య తలెత్తిన వివాదం దృష్ట్యా గ్రామంలో పోలీసు పికెటింగ్ నిర్వహిస్తున్నారు. గ్రామశివారులోని చెరువుల్లో చేపలుపట్టుకునే విషయంలో గడిచిన జూన్ మాసం నుంచి తరుచూ గ్రామంలో గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఈ నెల 20వ తారీఖున గ్రామంలో రెవిన్యూ, పోలీసులు, మత్యశాఖాధికారులు గ్రామసభ నిర్వహించి ఇరువర్గాల మధ్య శాంతి నెలకొనేలా చర్చలు జరపటం పాఠకులకు విదితమే. అధికారులు గ్రామంలో శాంతి కొరకు చేసిన ప్రయత్నాలు కొలిక్కిరాకపోవడంతో గ్రామంలో మళ్లీ ఉద్రిక్తత నెలకొనడంతో సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య సూచనల మేరకు పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జోగిపేట సర్కిల్ పరిధిలోని పోలీసు ఠాణాకు చెందిన 15మంది సివిల్ పోలీసులతో పోలీసు పికెటింగ్ ఏర్పాటుచేశారు. గ్రామంలో శాంతిభద్రతలు నెలకొనే వరకు గ్రామంలో పికెటింగ్ కొనసాగుతుందని ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపారు. గ్రామంలోని 10చెరువులు, కుంటలలో పెద్ద చెరువులో ముదిరాజ్‌లు, మిగిలిన చెరువుల, కుంటల్లో గ్రామస్థులు చేపలు పట్టుకునేలా అధికారుల సమక్షంలో గ్రామస్థులు ఒప్పందం కుదుర్చుకుని అంగీకార పత్రాలు సైతం రాసుకున్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోండి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని 1 నవంబరు 2021లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఎమ్మెల్సీ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని ఇంచార్జి తహసీల్దార్ అబ్దుల్ మగ్ని తెలిపారు. ఓటుహక్కు నమోదు కొరకు సిఈఓ తెలంగాణ వెబ్సైట్ లేదా ఆన్‌లైన్ ద్వారా ఓటుహక్కును నమోదు చేసుకోవచ్చన్నారు. నవంబరు 6వ తేదీ వరకు ఓటుహక్కును నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైనవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని అబ్దుల్ మగ్ని సూచించారు.

## ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా విద్యాబోధన చేయాలి

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేస్తున్న డీఈఓ వెంకటేశ్వర్లు

**మనూర్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి పాఠశాల పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులు బోధిస్తున్న పాఠ్యాంశాల విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకునేలా చూడాలని, ప్రణాళికాబద్ధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధించేలా తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

### విద్యార్థిగా పాఠాలు విన్న డిఈఓ

తరగతిగదిలో కూర్చుని ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పరిశీలించారు. విద్యార్థులు బోధిస్తున్న పాఠ్యాంశాల విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకునేలా చూడాలని, ప్రణాళికాబద్ధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతిలో మంచి ఫలితాలను సాధించేలా తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బస్సుయాత్రను విజయవంతం చేయాలి!

**జోగిపేట,అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఈనెల 26న సంగారెడ్డికి చేరుకుంటున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ స్థాయి మాలమహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు కోరారు. ఎస్సీల వర్గీకరణ నేపథ్యంలో మాలలకు జరుగుతున్న అన్యాయాల్ని నిలువరించేందుకు చేపడుతున్న ఈ బస్సుయాత్రలో జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, నాగరాజు, జనార్ధన్‌లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందోలు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మాలలు పాల్గొని విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా

బస్సుయాత్రను దిగ్విజయం చేయాలంటున్న మాలమహానాడు నాయకులు

నాయకులు బహుజన ప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి దాసరి దుర్గయ్య, నాయకులు అటికె రాజు, మహేష్, బేగరి దశరథ్, మన్నె నర్సింలు, అశోక్, అప్పాజిపల్లి సురేష్, డప్పు యాదయ్య, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శైలజ

**జోగిపేట,అక్టోబర్ 23, ప్రభాతవార్త:** క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన సదస్సును జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సంగుపేటలోని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేశారు. క్యాన్సర్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ విద్యార్థినులకు క్యాన్సర్‌వ్యాధి సోకడానికిగల కారణాలేమిటి, క్యాన్సర్ రాకుండా ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి, ఒకవేళ వస్తే వెంటనే చేపట్టాల్సిన చర్యల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఛైర్మెన్ డాక్టర్ కె.అనంతరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్, ప్రోగ్రాం ఛైర్మెన్ బాబు, జోన్ ఛైర్మెన్ రామకృష్ణ, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సహాయకులకు మంచినీటిపై శిక్షణ

**న్యాల్‌కల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** గ్రామాల మంచినీటి సహాయకులకు బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ అందచేశారు. ఈసందర్భంగా మంచినీటి డిప్యూటీ డీఈ సాబేర్‌హుస్సేన్, మండలాభివృద్ధి అధికారి కవలాస్ రాజశేఖర్‌లు మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు సరఫరాచేసే పైప్‌లైన్ లీకేజి కాకుండా, వాటర్‌ట్యాంకులను ఎప్పటికప్పుడు విధిగా క్లోరినేషన్ చేయాలన్నారు. వాటర్‌ట్యాంక్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చేతిపంపు, సింగిల్ ఫేస్, త్రి ఫేస్ మోటారు స్టార్టర్‌ల మరమ్మతులపై అవగాహన కల్పించారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్

**సిద్ధిపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇంఛార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన నక్కిరెడ్డి సందీప్‌రెడ్డి తండ్రి కిషన్‌రెడ్డి గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్సకు అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 60వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి అందజేశారు. నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలనుకున్నా, చికిత్స కోసం ఎల్‌వోసిలు కావాల్సినా పార్టీ కార్యాలయంలో లేదా పార్టీ కార్యకర్తలను సంప్రదించాలని ఈ విషయాలను జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్ళి వారికి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, పద్మ, లక్ష్మీ, అక్బర్, మహేందర్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు సమావేశం

**కంగ్టి, అక్టోబరు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలోని ఎంపీడీఓ కార్యాలయంలో నూతన్‌కుమార్ మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు స్పెషల్ ఆఫీసర్లకు గ్రామ పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా ఉపాధి హామీపథకం గ్రామపంచాయతీలో రిజిస్టర్ ప్రాముఖ్యతలను గురించి కార్యదర్శులకు గ్రామాలవారీగా సమావేశం తీసుకోవాలన్న కలెక్టరు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ అధికారి మాట్లాడుతూ విధినిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యధోరణీ అవలంబించకుండా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు విధిగా సందర్శించి రోజువారిగా గ్రామాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా విషయాలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి డిఎల్పీఓ సంజీవరావు, ఎంపీడీఓ సత్తయ్య, తహశీల్దార్ నాజీం, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ, ఎంపీఓ, ఎపిఓ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

విలేఖరులతో మాట్లాడుతున్న డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

**జహీరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే ఎంతటివారైనా కఠినచర్యలకు గురికాక తప్పదని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం జహీరాబాద్ పట్టణం బంద్ ప్రశాంతంగా ముగిసిన అనంతరం పట్టణ సిఐ కార్యాలయంలో సిఐ శివలింగంతో కలసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం మతసామరస్యాలకు ప్రతీకగా నిలుస్తోందని, ప్రశాంత ప్రాంతమైన జహీరాబాద్ డివిజన్‌లో శాంతిభద్రతలను చెడగొడితే కఠినచర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రసంగాల పోస్టింగ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా పోస్టులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. జిల్లాలో పోలీసుయాక్ట్ అమలులో ఉందని, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులులేవని గుర్తుచేశారు. అనుమతులులేకుండా సమావేశాలు, సభలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు ప్రజలు పోలీసులకు తమవంతు సహకారం అందించాలన్నారు.

## నవీన్‌యాదవ్‌కు ఎమ్మెల్యే నివాళులు



విద్యుత్ ఉద్యోగి నవీన్‌యాదవ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో పని చేస్తున్న మండల పరిధిలోని హుగ్గెల్లి నివాసి జి నవీన్ యాదవ్ మంగళవారం ఝరాసంగం మండలంలోని చిల్కపల్లిలో విద్యుత్ షాక్‌తో కానరాని లోకాలకు చేరిపోయాడు. నవీన్ మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం హుగ్గెల్లిలోని నవీన్ ఇంటికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. నవీన్‌యాదవ్ చిల్కపల్లిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేస్తూ కరెంట్ షాక్‌కు గురై తిరిగి రాని లోకాలకు చేరిపోయాడు. ఎమ్మెల్యేతో పాటు జహీరాబాద్, కోహీర్ మండలాల బిఆర్‌ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, నర్సింలు, సొసైటీ చైర్మన్ మచ్చెందర్, మాజీ ఎంపిటిసి సభ్యులు రాములు, భీమ్‌రావు, దత్తరెడ్డి, పిజి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గమ్మ హుండీ లెక్కింపు

**పాపన్నపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గాభవాని మాత ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. 83రోజుల హుండీ ఆదాయం 39లక్షల 91వేల రూపాయలు సమకూరిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, ఆలయ చంద్రశేఖర్‌లు తెలిపారు. బుధవారం శ్రీరాజరాజేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఎసి కీసర ఈఓ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆలయహుండీని లెక్కించారు. హుండీలెక్కింపులు శ్రీ రాజరాజేశ్వరి సేవాసమితి బాధ్యులతో పాటు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ శర్మ, యాదగిరి తదితరులతో పాపన్నపేట పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహించారు.

## ఎంఎస్ కర్మాగారం ముందు మండుటెండల్లో బైఠాయించిన కార్మికులు

ఎంఎస్ కర్మాగారం ముందు బైటాయించిన కార్మికులు

**పుల్కల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాలగ్రామం వద్ద ఎంఎస్ ఇండస్ట్రీస్ స్పిరిట్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని సీఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం కంపెనీ ముందు కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు ధర్నాకు పూనుకున్నారు. కర్మాగారం ముందు కార్మికులు బైఠాయించి యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు నాయకులు కార్మికులకు మద్దతు, సంఘీభావం తెలిపారు. సీఐటియు నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ కర్మాగారంలో 8ఏండ్లుగా కంపెనీ పనిచేస్తున్నదని, కర్మాగారంలో 3 వందలమంది కార్మికులు పనులు చేసుకుంటున్నారని, కార్మికులకు బోనస్ ఇచ్చేదెప్పుడని ప్రశ్నించారు. 5ఏండ్లు పనిచేసినవారికి బోనస్‌నివ్వాలని ఇదివరకే కర్మాగారం యాజమాన్యంతో చర్చలు పూర్తయినట్లు గుర్తుచేశారు. కార్మికులకు బోనస్ ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపనచేయడం తగదని హెచ్చరించారు. కార్మికచట్టాలకు వ్యతిరేకంగా కర్మాగారం పనిచేస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికుల సమస్యలను కార్మికుల ముందే యాజమాన్యం చర్చించి, పరిష్కరించాలని, కార్మికచట్టాలకు లోబడి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు.

## శాసనసభలో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పబ్లిక్ అండర్‌టేకింగ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని శాసన సభ బుధవారం జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. సమావేశం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కమిటి చైర్మన్ షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిటి సభ్యులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి పూలబొకేనే అందించారు.

## హిందూ దేవాలయాలపై దాడులకు నిరసన

**జహీరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ దేవాలయంతో పాటు రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో హిందూ దేవాలయా

జహీరాబాద్‌లో ఆర్‌డిఓకు వినతిపత్రం అందచేస్తున్న హిందూసంఘాల నాయకులు

లపై జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జహీరాబాద్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో హిందూ సంఘాల నాయకులతో పాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఉదయం నుంచి హిందూ సంఘాల నాయకులు పట్టణంలోని జాతీయ రహదారిలపై ర్యాలీ నిర్వహిస్తూ దుకాణాలను బంద్ చేయించారు. పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయానికి చేరుకుని హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్‌చేస్తూ వినతిపత్రం అందచేశారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి డివిజన్‌లోని పోలీసు ఠాణా సిఐలు, ఎస్ఐలు శివలింగం, జక్కుల హనుమంతు, ఎం.కాశీనాథ్, పోలీసు సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ యం జైపాల్‌రెడ్డి, గొల్ల భాస్కర్, నామ రవికిరణ్, సుధీర్ బండారి, రాములు నేత, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, పూల సంతోష్, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులను పరిశీలించిన ఎంపిడిఓ

మామిడ్గిలో వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఓ రాజశేఖర్

**న్యాల్‌కల్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్ సూచించారు. బుధవారం మండలపరిధిలోని మామిడ్గి గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్‌లను, పరిసరాలను పరిశీలించారు. వాటర్ ట్యాంక్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి పైప్‌లైన్‌లు లీకేజి అయితే వెంటనే మరమ్మత్తులు చేయాలని, పరిశుభ్రమైన నీటిని ప్రజలకు సరఫరా అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ట్యాంక్‌లను పరిశుభ్రం చేసిన తేదీలను ట్యాంక్‌పై వ్రాయాలని అధికారులకు ఆదేశించారు.

## ఆనెగుంటలో సిసి రోడ్డు పనులు పున:ప్రారంభం

ఆనెగుంటలో సిసి రోడ్డు పనులు పున:ప్రారంభిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఆనెగుంటలో ఆగిపోయిన సిసి రోడ్డు పనులను బుధవారం తిరిగి నిర్మాణం పనులు ప్రారంభించారు. 2022లో పిఎంజిఎస్ఐ పథకంలో 4కోట్ల, 31లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డును అప్పటి మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు శంకుస్థాపనచేసి పనులను ప్రారంభించారు. కాంట్రాక్టర్ బిటి రోడ్డు పనులు పూర్తిచేసి గ్రామ ప్రధానవీధి వద్ద సిసి రోడ్డు పనులు చేయకుండా గమ్మున కూర్చుండిపోయాడు. నెల రోజుల క్రితం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి రోడ్డు విషయాన్ని